క్లుప్తంగా

ఆత్మీయ సమ్మేళనం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లాకేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అంతకుముందు తిరుమల హిల్స్‌లో రూ.2 కోట్లతో నిర్మించనున్న యాదవ కన్వెన్షన్ భవన నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. ఏడాదిలోపు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అయ్యప్ప గుట్ట ప్రాంతంలో రూ. 1.10 కోట్లతో నిర్మించిన గిరిజనభవన్‌ను ఎంపీ సంతోష్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అక్కడే సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు.

శంకుస్థాపనలు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆదివారం రాత్రి నుంచి సోమవారం రాత్రి వరకు రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా 32వ వార్డు పరిధిలో సీసీరోడ్లు, డ్రెయినేజీలకు భూమిపూజ, 45వ పాతతోట, పుట్నాలబట్టీ వద్ద, 11వ వార్డు పరిధిలో, బాలాజీనగర్, న్యూబాలాజీనగర్‌లో, పాతపాలమూరులోని మైసమ్మ గుడి సమీపంలో రూ.1.23 కోట్లతో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రెయినేజీ, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు భూమిపూజ చేశారు. 21వ వార్డు పరిధిలోని శేషాద్రినగర్, బీకేరెడ్డి కాలనీ, మహేశ్వరికాలనీ, నాగిరెడ్డికాలనీలలోనూ సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలకు శంకుస్థాపన చేశారు. మహబూబ్‌నగర్-భూత్పూర్ రహదారిలో భగీరథకాలనీ వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

కోయిల్‌కొండ: బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి సాధించాయని ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం బూర్గుపల్లిలో బస్టాండ్ ప్రాంగణానికి శంకుస్థాపన చేశారు. వైస్‌ఎంపీపీ కృష్ణయ్యయాదవ్, సర్పంచ్ కృష్ణవేణిరాజు, సింగిల్‌విండోచైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కృష్ణయ్య పాల్గొన్నారు.

అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉందాం

జడ్చర్ల: నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ విషయంలో అధిష్టానం నిర్ణయానికే కట్టుబడి ఉందామని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ తన అభిమానులకు, కార్యకర్తలకు సూచించారు. సోమవారం గాంధీ జయంతిలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనపై కార్యకర్తలు తీవ్రఒత్తిడి తీసుకువచ్చారు. జడ్చర్ల నుంచే పోటీ చేయాలని వెంట ఉంటామని చెప్పగా ఆయన స్పందించారు. జడ్చర్ల నుంచే టికెట్ కోసం ప్రయత్నిస్తున్నానని.. అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుందామని అన్నారు.

త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలి

గండేడ్: గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ మాధవి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సాలార్‌నగర్‌లో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. సర్పంచ్ సత్యమ్మ, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి, లింగాయిపల్లి సర్పంచ్ వెంకటయ్య, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పెంట్యానాయక్ పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ మూసివేయండి



దేవరకద్ర: విష రసాయనాలు విడుదల చేస్తున్న చిత్తనూర్ ఇథనాల్ కంపెనీని వెంటనే మూసి వేయాలని డిమాండ్ చేస్తు మంగళవారం దేవరకద్ర తహసీల్దార్‌కు టీఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, జిల్లా కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. నాయకులు చంద్రశేఖర్, లక్ష్మయ్య, మహదేవ్, రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనానికి భూమిపూజ

నవాబుపేట: కిషన్‌గూడ నూతన పంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ నిర్మల సోమవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రూ. 25లక్షల నిధులు అందించినట్లు వివరించారు. ఉపసర్పంచ్ శారద, చెన్నయ్య, నరేష్, శంకర్‌నాయక్, చెన్నయ్య, విష్ణు, యాదయ్య,శ్రీనివాస్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

ప్రధాని పర్యటనతో ఒరిగిందేమీ లేదు

జడ్చర్ల: ప్రధాని మోదీ పర్యటనతో జిల్లాకు ఒరిగిందేమి లేదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో రూ. 3కోట్ల వ్యయంతో నిర్మంచనున్న మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పదోతరగతి విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నా ప్రధాని పట్టించుకోక పోవడం దారుణమన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, వైస్ చైర్మెన్ సారిక పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో నివాళి అర్పిస్తున్న కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది



పాలమూరు యూనివర్సిటీలో..



భూత్పూర్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



కూచూర్‌లో..

అహింసా మార్గం అనుసరణీయం



దీఐజీ కార్యాలయం వద్ద నివాళి అర్పిస్తున్న ఎస్పీ కె.నరసింహ తదితరులు

సాక్షి నెట్‌వర్క్: మహాత్మా గాంధీ స్ఫూర్తితోనే అహింసా మార్గంలో కేసీఆర్ తెలంగాణ సాధించారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం గాంధీ రోడ్ హైస్కూల్ వద్ద మహాత్ముడి విగ్రహానికి నివాళి జయంతి సందర్భంగా నివాళి అర్పించారు. విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ గౌడ్, రఘురాం రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ముజీబ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని జెడ్పీ చెర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. డిప్యూటీ సీఈఓ మొగులప్ప, సూపరింటెండెంట్లు శ్రీహరి, ఆనంద్, విజయ్‌కుమార్, అశోక్, రవి శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంతో పాటు డీఐజీ కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతి నిర్వహించారు. ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ గాంధీ అహింసే ఆయుధంగా పోరాటం చేశారని వివరించారు. డీఎస్పీలు లక్ష్మణ్, శ్రీనివాసులు, ఆర్‌ఐలు శ్రీను, నరేష్, కృష్ణయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు. గాంధీ చూపిన సత్యం, అహింసా మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని జిల్లా స్పెషల్ కలెక్టర్ జ్యోతి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పించారు. అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఏఓ శంకర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పాలమూరు యూనివర్సిటీలో ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, కంట్రోలర్ రాజ్‌కుమార్, అర్జున్, గాలెన్న, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆధ్వర్యంలో బెటాలియన్ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంటేశ్వర్‌రావు, సుబేదార్ జెర్నెల్ సింగ్, వీరేందర్‌సింగ్ నివాళి అర్పించారు.

ట్రాన్స్ కో డీఈటీ చంద్రమౌలి తదితరులు సోమవారం ఎస్ఈ కార్యాలయంలో నివాళి అర్పించారు. ఎస్ఏఓ శ్రీకాంత్, ఏడీఈ సంతోష్, ఏఏఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా, కార్యదర్శి మహ్మద్ యాఖూబ్, షేక్ మహమూద్, జవాద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నారాయణ స్వచ్చంద సేవాసంస్థ ఆధ్వర్యంలో బండమీదిపల్లిలోని సాందీపని ఆశ్రమంలో విద్యాసామగ్రి, పండ్లు పంపిణీ చేశారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్ తదితరులు కోడూర్ పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పించారు.

కాంగ్రెస్ నాయకులు జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు.

భూత్పూర్‌లో నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు జి.మధుసుదన్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డాకుల, మూసాపేట మండలాల్లో ఎంపీపీలు నాగార్జున్‌రెడ్డి, కళావతి, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట మండలంలోని గ్రామాల్లో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు.

జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ సారిక తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్‌లో ఆయా గ్రామాల్లో గాంధీజయంతిని ఘనంగా నిర్వహించారు. నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నవాబుపేటలో పంచాయతీ, ఎంపీడీఓ కార్యాలయం, సీనియర్ సిటిజన్‌ఫోరం, గ్రామాలు, పార్టీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

మిడ్జిల్‌లో ఎంపీపీ సుదర్శన్, సర్పంచ్ రాధిక, ఎంపీటీసీ గౌస్, నాయకులు పాల్గొన్నారు.

గండేడ్‌లో ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి, సూపరిండెంట్ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో ఎంపీపీ కమల, ఎంపీడీఓ కృష్ణారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె.కృష్ణయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సర్పంచ్ కృష్ణయ్య పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మహమ్మదాబాద్‌లో..



జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



కోడూర్‌లో ..

సల్లోనిపల్లిలో ఎంపీపీ బాల్‌రాజు, ఎంపీడీఓ ధనుంజయగౌడ్, సర్పంచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఉద్యోగులు



జిల్లా కేంద్రంలో నివాళి అర్పిస్తున్న విద్యుత్ ఉద్యోగులు



జిల్లాకేంద్రంలో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మిడ్జిల్‌లో ..

షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

అడ్డాకుల: మండల కేంద్రంలో జెడ్పీటీసీ సభ్యుడు ఎన్.రాజశేఖర్‌రెడ్డి తన సొంత డబ్బులు రూ.18లక్షలతో మైనార్టీల కోసం నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆదివారం రాత్రి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిని మైనార్టీలు ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన మైనార్టీలు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జయన్నగౌడ్, కోఆప్షన్ ఖాజాఘోరీ, జెడ్పీ కోప్షన్ మాజీ సభ్యుడు మహిమూద్, మహేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



మహబూబ్‌నగర్ క్రీడలు: ముంబయిలోని అంధేరీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈనెల 1, 2 తేదీల్లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో జిల్లా కేంద్రంలోని కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రీ తెలిపారు. విద్యార్థులను ఈ సందర్భంగా సోమవారం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

విద్యార్థినికి అభినందన

మహమ్మదాబాద్: నంచర్ల గురుకుల విద్యార్థిని లావణ్య రాష్ట్రస్థాయిలో కరీంనగర్‌లో జరుగుతున్న అథ్లెటిక్స్ పోటీల్లో సత్తాచాటింది. హైజంప్‌లో మొదటిస్థానంలో నిలిచింది. దీంతో లావణ్యకు గోల్డ్‌మెడల్‌తో పాటు, ప్రశంసాపత్రం అందించారు. తోటి విద్యార్థులు, పాఠశాల సిబ్బంది సోమవారం ఆమెను అభినందించారు. ప్రిన్సిపాల్ వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

పరామర్శ

అడ్డాకుల: కొమిరెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ మున్నూర్ శ్రీనివాసులు అస్వస్థతకు గురై జిల్లా కేంద్రంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. నాగిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.

రక్తదాన శిబిరం

జడ్చర్ల టౌన్ : మహాలక్ష్మి సేవాట్రస్టు నిర్వాహకుడు చిత్తనూరి ఈశ్వర్ జన్మదినం, మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి పురస్కరించుకుని సోమవారం పట్టణంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. 70మంది రక్తదానం చేశారు.

గవర్నర్ నుంచి మెడల్స్

పదేళ్లుగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నందుకు ప్రశంసిస్తూ రాష్ట్ర గవర్నర్ తమిళిసై నుంచి చిత్తనూరి ఈశ్వర్‌కు బంగారు పతకం, ఆయన కుమారుడు రామకృష్ణకు వెండి పతకంతో పాటు ప్రశంసా పత్రాలు అందాయి.

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి..

భూత్పూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పలువురు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. అన్నాసాగర్‌లోని ఆయన నివాసంలో ఎల్కిచర్ల సర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మదిగట్లకు చెందిన నాయకులు తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎంపీపీ శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

కొత్తూర్‌లో ఎమ్మెల్యే పంచాయతీ భవనం ప్రారంభించిన అనంతరం కొత్తమొల్గరలో పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి వెళ్లారు. ఆయనకు మండల రైతు సమితి అధ్యక్షుడు నర్సింహా గౌడ్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా ఎమ్మెల్యే లంబాడికుంటలో పంచాయతీ భవనానికి, పోతులమడుగులో చెక్‌డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఆశావర్కర్ల పాత్ర కీలకం



హన్వాడలో మాట్లాడుతున్న నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్‌లో సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వానికి వారి పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. వారికి రూ. 18వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలన్నారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: పట్టణంలో ఆశా వర్కర్ల సమ్మెకు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు జగన్ మద్దతు తెలిపారు. కుల వివక్ష పోరాట సమితి కార్యదర్శి శంకర్, ఆశాలు పాల్గొన్నారు.

హన్వాడ: మండలకేంద్రంలో నిరసనకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. జిల్లా కార్యదర్శి కురుమూర్తి, మండల సీపీఎం కార్యదర్శి లక్ష్మయ్య తదితరులు పాల్గొ న్నారు.

ఆర్థిక సాయం

అడ్డాకుల: తిమ్మాపూర్‌కి చెందిన వాకిటి అంజనేయులు అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం బాధిత కుటుంబాన్ని జెడ్పీటీసీ సభ్యుడు జి.ఇంద్రయ్యసాగర్ పరామర్శించారు. మృతదేహం వద్ద నివాళులర్పించి ఎమ్మెల్యే సూచనతో రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ యాదవ్, అచ్చాయపల్లి సర్పంచ్ చంద్రశేఖర్ ఉన్నారు.

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం



అడ్డాకుల: మండల కేంద్రంలోని ఎస్సీ సామూహిక భవనం వద్ద సోమవారం కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలరాజు ఆధ్వర్యంలో జెండాను ఎగుర వేశారు. ప్రసాద్, ప్రేమ్‌కుమార్, యేసు, శ్రీకాంత్, ఉత్తన్న, సునీల్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లాకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఎం.కుర్మయ్య, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఎ.రాములు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కురుమూర్తి, ఆది విష్ణువర్ధన్, నాయకులు సాయిబాబా, సత్యం, వేణుగోపాల్ పాల్గొన్నారు.

వృద్ధుల దినోత్సవం



చిన్నచింతకుంట: మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సోమవారం మండల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ ఉషారాణి హాజరై 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులను శాలువా పూలమాలతో సత్కరించారు. వజీర్‌బాబు, వన్నం బాలన్న, మోషే, మందిపుల దేవమ్మ, వెంకట్‌రాంరెడ్డి, గుండన్న ఉన్నారు.

నేడు గోదాం, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

దేవరకద్ర: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం షాపింగ్ కాంప్లెక్స్, గోదాలను మంగళవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభిస్తారని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జట్టి నర్సింహారెడ్డి, ఎంపీపీ రమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

సబ్ ట్రెజరీ కార్యాలయం...

దేవరకద్రలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సబ్ ట్రెజరీ కార్యాలయం, నూతనంగా నిర్మించిన పశు వైద్యశాలను ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. చౌదర్‌పల్లి, బల్సుపల్లి, అడవి అజిలాపూర్‌లో కొత్తగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాలు, నార్లోనికుంట్ల, కోయిల్‌సాగర్‌లో విద్యుత్ సబ్ స్టేషన్‌లకు భూమిపూజ చేయనున్నారు.

'ప్రజాగర్జన విజయవంతం'

భూత్పూర్: అమిస్తాపూర్ వద్ద జరిగిన పాలమూరు ప్రజాగర్జన విజయవంతమైందని, కార్యక్రమానికి విచ్చేసిన ఉమ్మడి జిల్లా ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు బీజేపీ తరఫున ధన్యవాదాలు తెల్పుతున్నామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా సోమవారం ఓ పత్రికలో కావాలని ఖాళీ కూర్చీలు చూపించి తప్పుదోవ పట్టించే యత్నం చేశారని ఆరోపించారు. అసత్య ప్రచారం సరికాదన్నారు.

పథకాలపై ప్రచారం

నవాబుపేట: సోనియా గాంధీ తెలంగాణకు సంబంధించి ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేపట్టినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య తెలిపారు. సోమవారం పోమాల్, కామారం, పల్లెగడ్డ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. నూతన కమిటీలు ఏర్పాటు చేశారు. రాజేష్, ఖాజా ఉన్నారు.

మహాత్ముడికి సమస్యలపై వినతులు



గండేడ్‌లో.. గాంధీ చిత్రపటానికి వినతి సమర్పిస్తున్న జేఏసీ నాయకులు

సాక్షినెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా ఆయా మండలాలు, పట్టణాలు, గ్రామాల్లో సోమవారం ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు తదితరుల నిరసనలు, సమ్మెలు కొనసాగాయి. దేవరకద్రలో ఆశావర్కర్లు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు.

మహమ్మదాబాద్‌లో ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆదుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎం నారాయణ అన్నారు. సోమవారం గాంధీజీ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన ఆశావర్కర్లకు మద్దతు తెలిపారు. మాజీ ఎంపీపీ శాంతీబాయి తదితరులు ఉన్నారు.

గండేడ్‌లో సోమవారం ఆశావర్కర్లు సోమవారం గాంధీ చిత్రపటానికి వినతిపత్రం ఇచ్చారు.

వికారాబాద్‌లో కలపాలంటూ..

గండేడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో రిలే దీక్ష నిర్వహించారు. మండల కేంద్రంలో సోమవారం జిల్లా సాధన సమితి, జేఏసీ అధ్యక్షుడు జంగ్లి వెంకటయ్య తదితరులు కలిసి గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందించారు. గిరమోని వెంకటయ్య, బాలకిష్టయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్రలో ఆశావర్కర్లు



బాలానగర్‌లో అంగన్‌వాడీలు

బాలానగర్‌లో ధర్నా కొనసాగిస్తున్న అంగన్‌వాడీలు సోమవారం గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ తదితరులు ఉన్నారు.

పథకాల సాకుతో బలవంతపు చేరికలు

భూత్పూర్: ఎన్నికల కోడ్ వస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సంక్షేమ పథకాల సాకు చూపి కాంగ్రెస్ కార్యకర్తలను బలవంతంగా బీఆర్‌ఎస్‌లో చేర్చుకుంటున్నారని డీసీసీ అధ్యక్షుడు జి. మధుసుదన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం మండల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మద్దిగట్లలో తమ కార్యకర్తలకు ఇష్టం లేకున్నా పథకాలు ఇస్తామని, బెదిరింపులకు గురిచేసి బలవంతంగా పార్టీలోకి చేర్చుకున్నారని అన్నారు. మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న సర్పంచ్ మోతీ, వార్డు సభ్యులు

బాలానగర్: గ్రామ పంచాయతీ గత నెల 22న తీర్మానం చేసినప్పటికీ.. పంచాయతీ భవనాన్ని ఇష్టారాజ్యంగా కొందరికి అనుకూలమైన చోట నిర్మిస్తున్న ఎంపీడీఓ కృష్ణారావు, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని మన్నెగూడ సర్పంచ్ మోతీ డిమాండ్ చేశారు. సోమవారం పనుల పరిస్థితిపై మాట్లాడారు. కనీస సమాచారం లేకుండా గత నెల 28న నిర్మాణ పనులు చేపట్టారని అన్నారు. ఉపసర్పంచ్ సోమ్లు నాయక్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు. ఈ విషయంపై మరోమారు కలెక్టర్‌కు విన్నవిస్తామని అన్నారు. విషయంపై ఎంపీడీఓ కృష్ణారావును వివరణ కోరగా సర్పంచ్ మోతీకి గ్రామ కార్యదర్శి ద్వారా ఒకరోజు ముందే సమాచారం అందజేశామన్నారు. జీపీ భవనాలు త్వరగా పూర్తి చేయాలన్న ఉన్నత అధికారుల ఆదేశాలతోనే అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో కలిసి భూమిపూజ చేశామని వివరించారు.